ChimataMusic.com

# ఓం నమః నయన శృతులకు ఓం..

**చిత్రం : గీతాంజలి (1989)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

ఊ.. ఊ.. ఊ.. ఊ

ఓం నమః నయన శృతులకు ఓం నమః హృదయ లయలకు ఓం..

ఓం నమః అధర జతులకు ఓం నమః మధుర స్మృతులకు ఓం..

నీ హృదయం తపన తెలిసీ నా హృదయం కనులు తడిసే వేళలో..

ఈ మంచు బొమ్మలొకటై.. కౌగిలిలో కలిసి కరిగే లీలలో!!

**చరణం 1:**

రేగిన కోరికలతో.. గాలులు వీచగా

జీవన వేణువులలో.. మోహన పాడగా

దూరము లేనిదై.. లోకము తోచగా..

కాలము లేనిదై.. గగనము అందగా

సూరీడే ఒరిగి ఒదిగి జాబిల్లి ఒడిని అడిగే వేళా..

ముద్దులా.. పొద్దుకే.. నిదుర లేపే ప్రణయ గీతికి ఓం!!

**<u>చరణం 2:</u>**

ఒంటరి బాటసారీ.. జంటకు చేరగా

కంటికి పాపవైతే.. రెప్పగ మారనా

తూరుపు నీవుగా...వేకువ నేనుగా..

అల్లిక పాటగా...పల్లవి ప్రేమగా

ప్రేమించే పెదవులొకట్టై పొంగించే సుధలు మనవైతే..

జగతికే.. అతిధులై.. జననమందిన ప్రేమ జంటకి!!

ఓం నమః నయన శృతులకు ఓం నమః హృదయ లయలకు ఓం..

ఓం నమః అధర జతులకు ఓం నమః మధుర స్మృతులకు ఓం..

నీ హృదయం తపన తెలిసీ నా హృదయం కనులు తడిసే వేళలో..

ఈ మంచు బొమ్మలొకట్టై.. కౌగిలిలో కలిసి కరిగే లీలలో!!